www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 9 జులై 2023
5
అన్నమయ్య

ప్రాంగణ ఎంపికల్లో 62 మందికి ఉద్యోగాలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

స్థానిక శ్రీనివాస డిగ్రీ కళాశాలలో శనివారం టెక్ మహీంద్రా, టాటా అనుబంధ సంస్థ కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్స్‌లో టెక్ మహీంద్రా సంస్థకు 28 మంది, కనెక్ట్ సంస్థకు 34 మంది విద్యార్థులు ఎంపికయ్యారని కళాశాల చైర్మన్ ఎన్.కృష్ణారెడ్డి, కరస్పాండెంట్ ఎన్.శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు టెక్ మహీంద్రా సంస్థలో రూ.2.8 లక్షల వరకు వార్షిక వేతనం, కనెక్ట్ బిజినెస్ సొల్యూషన్స్ లిమిటెడ్ సంస్థకు సెలెక్ట్ అయిన విద్యార్థులకు రూ.2.0 లక్షల వరకు వార్షిక హర్షిక వేతనం ఉంటుందని పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ బి.వి.రమణాచారి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

క్యాంపస్ సెలెక్షన్స్‌లో ఎంపికైన విద్యార్థులు

వైఎస్ఆర్‌కు నివాళులర్పించిన సిఎం జగన్

ప్రజాశక్తి - వేంపల్లె

మండలంలోని ఇడుపులపాయలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి సమాధికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. మూడు రోజుల జిల్లా పర్యటనలో భాగంగా మొదటిరోజు వైఎస్ .రాజశేఖరరెడ్డి 74వ జయంతి సందర్భంగా శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి సిఎం ఇడుపులపాయలోని వైఎస్ఆర్ సమాధి వద్దకు వెళ్లారు. అనంతరం సమాధిపై పూలమాలలు వేసి తల్లి విజయమ్మ, సతీమణి వైఎస్.భారతితో కలిసి ముఖ్యమంత్రి జగన్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రార్థనలు అనంతరం సమాధి వద్ద నున్న వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. రాత్రికి ఇడుపులపాయలోనే సిఎం జగన్ బస చేశారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజాద్‌బాషా, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆదిమూలపు సురేష్, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి, ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, గంగుల ప్రభాకర్‌రెడ్డి, పోతుల సునీత, రమేష్ యాదవ్, ఎమ్మెల్యేలు రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి, డాక్టర్ సుధ, రఘురామిరెడ్డి, గడికోట శ్రీకాంత్‌రెడ్డి, కొరముట్ల శ్రీనివాసులు, మేడా మల్లికార్జునరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కడప మేయర్ సురేష్ బాబు, డిప్యూటీ మేయర్ జఖియాఖానం, ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయపల్లి మల్లికార్జునరెడ్డి, పరిశ్రమల సలహాదారు రాజోలి వీరారెడ్డి, కలెక్టర్ వి.విజయ ఎo.2రామరాజు, ఎస్‌పి కేకేఎన్ అన్బురాజన్, జెసి గణేష్ కుమార్, ఆర్డీవో వెంకటేశ్వర్లు, పాడా ఒఎస్‌డి అనిల్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాల అమలు వైఎస్ఆర్‌కే సాధ్యం

వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు షర్మిల

పేద ప్రజల కోసం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను నేరవేర్చేందుకు ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో దివంగత నేత వైఎస్.రాజశేఖరరెడ్డికే సాధ్యమైందని తెలంగాణ వైఎస్ఆర్‌టిపి అధ్యక్షులు షర్మిల అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా వైఎస్ఆర్ సమాధి వద్దకు ఉదయం 8 గంటలకు షర్మిల తన తల్లి విజయమ్మ, కుమార్తె అంజలి, కుమారుడు రాజారెడ్డిలతో కలిసి నివాళులర్పించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్‌ను గుర్తుకు తెచ్చుకొనే అవకాశం మరో సారి వచ్చిందని చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదన్నారు. రుణ మాఫీ, ఆరోగ్య శ్రీ, ఫీజురీయింబర్స్‌మెంట్ లాంటి పథకాలు పెట్టి పేద ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి పోయిన నాయకుడని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీలకు విద్య, ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించారన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో 46 లక్షల పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడం వైఎస్సార్‌కే సాధ్యమైందన్నారు. గెస్ట్ హౌస్‌లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ఇడుపులపాయ నుంచి తన వాహనంలో కడప ఎయిర్‌పోర్టుకు చేరుకొని ప్రత్యేక విమానంలో పాలేరుకు వెళ్లారు.

ఇడుపులపాయలోని వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిఎం జగన్

సాగునీటి ప్రాజెక్టుల లీకేజీలను అరికట్టండి

- ప్రజాప్రతినిధుల సమావేశంలో ముఖ్యమంత్రి జగన్

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

పులివెందుల నియోజకవర్గ పరిధిలోని చిత్రావతి, పైడిపాలెం లీకేజీలను సత్వరమే అరికట్టాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశించారు. జిల్లాలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మొదటి రోజైన శనివారం సాయంత్రం ఇడుపులపాయలో సింహాద్రిపురం మండల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ చిత్రావతి రిజర్వాయర్, పైడిపాలెం రిజర్వాయర్ల లీకేజీలపై నీటి పారుదలశాఖ ఇంజినీర్లు దృష్టి సారించాలన్నారు. సింహాద్రిపురం మండలంలోని పలు గ్రామాల్లో దేవాలయాల నిర్మాణాల సహకారం అందించాలని ప్రజాప్ర తినిధుల విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత అధికారులు సత్వరమే ఆలయ నిర్మాణ పనుల్ని పూర్తి చేయాలన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన జిల్లా పరిషత్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలకు ప్రహరీలు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని కోరారు. దీనిపై ఆయన మాట్లాడుతూ దేవాలయాల నిర్మాణాలను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. మరికొన్ని గ్రామాల్లో దేవాలయాలు నిర్మించాలని కోరుతున్నారని, జిల్లా అధికార యంత్రాంగం సమాయత్తం కావాల్సిన అవసరం ఉందన్నారు. సూక్ష్మసేద్య (డ్రిప్) పరికరాలను సబ్సిడీతో అందించాలనే విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించారు. ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగులో పురోగతికి అవసరమైన వ్యవసాయ పరికరాలను అందించాలని కోరినట్లు సమాచారం. మండలంలోని పలు గ్రామాల్లో రహదారులకు మరమ్మతులు చేయడంతోపాటు కొత్త రహదారులను ఏర్పాటు చేయాలని కోరినట్లు తెలిసింది. మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లోని పొలాలకు రహదారులు ఏర్పాటు చేయాలని కోరారు. సింహాద్రిపురం మండల ప్రజాప్రతినిధుల విజ్ఞప్తులను ఆలకించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

ఆ..రహదారులకు మహర్దశే..!

- ఉమ్మడి జిల్లాలో తొమ్మిదింటికి గ్రీన్‌సిగ్నల్
- రూ.33.20 కోట్లు కేటాయింపులు
- నెలాఖరు నాటికి టెండర్లు?

ప్రజాశక్తి- కడప ప్రతినిధి

జిల్లాలోని ఆర్అండ్‌బి డిపార్టుమెంట్ పరిధిలోని రహదారులకు మహర్దశ పట్టనుంది. ప్రభుత్వం కడప, అన్నమయ్య జిల్లాలో తొమ్మిది రహదారుల నిర్మాణానికి ఆమోదం తెలిపింది. రూ.33.20 కోట్లు కేటాయిస్తున్నట్లు జిఓను జారీ చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ చేసిన పనులకు నిధులు ఇవ్వలేక చతికిలపడుతున్న తరుణంలో కొత్త రహదారి నిర్మాణాలకు టెండర్లు వేయడానికి కాంట్రాక్టర్లు ముందుకు వస్తారా అనేది సందేహాలకు తావిస్తోంది. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో అన్ని అనుకున్నట్లు నడిస్తే నెలాఖరు నాటికి తొమ్మిది రహదారులు మెరుగులు దిద్దుకునే అవకాశం ఉందని చెప్పవచ్చు. అన్నమయ్య జిల్లాలోని ఆరు రహదారులకు రూ.20 కోట్లు కడప జిల్లాలోని మూడు రహదారులకు రూ.10.20 కోట్ల చొప్పున కేటాయించింది. అన్నమయ్య జిల్లాలోని రాయచోటి, కోడూరు, రాజంపేట, తంబళ్లపల్లి, మదనపల్లి, కడప జిల్లాలోని జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు నియోజకవర్గాల పరిధిలో రహదారులకు మోక్షం లభించింది.

నూతన రహదారులివే..!

అన్నమయ్య జిల్లాలో రాయచోటి నియోజకవర్గ పరిధిలోని రాజంపేట, కదిరి, తణుకూరులో రూ.1.40 కోట్లతో 2.350 కిలో మీటర్ల మేర రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని రూ.2.80 కోట్లతో 12.100 కిలో మీటర్ల మేర చిట్వేలి -కోడూరు రహదారి పొడి గింపు పనులు చేపట్టనున్నారు. రాయచోటి నియోజకవర్గ పరిధిలోని 5.6 కిలోమీటర్ల మేర రూ.1.20 కోట్లతో కోనంపేట -గాలివీడు రహదారిని అభివృద్ధి చేయనున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గ పరిధిలోని రూ.7.80 కోట్లతో 23.200 కిలోమీటర్ల మేరకు అభివృద్ధి పరచనున్నారు. మదనపల్లి పరిధిలో 19.70 కిలో మీటర్ల మేర రూ.4.80 కోట్లతో మదనపల్లి-చేబకూరు-రామసముద్రం రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. రూ.5 కోట్లతో మదనపల్లి-కందూరు-నిమ్మనపల్లి రహదారిని 19 కిలోమీటర్ల మేర అభివృద్ధి చేయనున్నారు. వెరసి 81.90 కి.మీటర్ల మేర రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు.

కడప జిల్లాలో జమ్మలమడుగు నియోజకవర్గ పరిధిలో రూ.2.50 కోట్లతో 5.8 కిలో మీటర్ల మేర రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. బద్వేల్ నియోజకవర్గ పరిధిలో రూ.5.20 కోట్లతో 12 కిలోమీటర్ల మేర మైదుకూరు-తాటిచెర్ల రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మైదు కూరు నియోజకవర్గ పరిధిలో రూ.2.50 కోట్లతో నాగసానిపల్లి-మల్లేపల్లి రహదారి మీదుగా గంగాయపల్లి-మిట్టమానుపల్లి వరకు ఆరు కిలోమీటర్ల మేరకు రహదారి నిర్మాణాలు చేపట్టనున్నారు. కడప జిల్లాలో 23 కిలో మీటర్ల మేరకు రహదారులను అభివృద్ధి చేయనున్నారు.

టెండర్ల గండాన్ని అధిగమించేనా!

ప్రభుత్వం తొమ్మిది రహదారి నిర్మాణ పనులకు సంబంధించి జిఒజారీ చేసిన నేపథ్యంలో ఆర్అండ్‌బి డిపార్టుమెంట్‌కు సవాలు ఎదురు కానుంది. రహదారి నిర్మాణ పనులకు టెండర్ల ప్రాసెస్ నిర్వహించడానికి నెల రోజుల సమయం తీసుకునే అవకాశం కనిపిస్తోంది. రాష్ట్రంలో రహదారి నిర్మాణ పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులు చేయడం లేదనే వాదన పెద్దఎత్తున వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో కాంట్రాక్టర్లు టెండర్లు వేయడానికి ముందుకు రాని పరిస్థితుల్లో రహదారి నిర్మాణ పనులు చేపట్టడం ఆర్అండ్‌బి డిపార్టుమెంట్‌కు పెనుసవాలుగా మారే అవకాశం కనిపిస్తోంది.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఖరీఫ్ 2022లో పంట నష్టపోయిన రైతులకు వైఎస్ఆర్ బీమా ద్వారా వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి శనివారం అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నుంచి కంప్యూటర్ బటన్ నొక్కి నగదు జమ చేసే కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి నారాయణ కల్యాణ మండపంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన ఆయన మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా పంట సాగుకు ముందే పెట్టుబడి సాయం అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి అన్నారు. తుఫాన్లు అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవడానికి ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసే లోగానే పరిహారం అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కూడా జగనే అని అన్నారు. చెప్పిన దానికంటే మరింత ఎక్కువ మేలు చేసే నాయకుడు మన ముఖ్యమంత్రి అని కొనియాడారు. రైతులు కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవడం జరుగుతుందని చెప్పారు. జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని దేశంలో ఎక్కడా లేనివిధంగా ప్రభుత్వం రైతులకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఇంటి ముంగిటనే వివిధ రకాల సేవలు అందుతున్నాయని, వ్యవసాయ, ఉద్యానవన అధికారులు రైతులు ఇంటి వద్దకే వచ్చి సలహాలిస్తున్నారు. దేశంలోనే ఉచిత పంటల బీమా అమలు చేయడం మన రాష్ట్ర మొదటిదని చెప్పారు. మన జిల్లాకు సంబంధించి రూ. 9 కోట్ల 89 లక్షల నిధులు విడుదల చేశారని తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి బి.చంద్ర నాయక్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి రవీంద్ర బాబు ఉచిత పంటల బీమా ఆవశ్యకతను, లబ్ధి పొందే విధానాన్ని వివరించారు. అనంతరం రైతులకు మెగా చెక్కును అందజేశారు. కార్యక్రమంలో ఎపిసిసి డైరెక్టర్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి , లక్కిరెడ్డిపల్లి జడ్‌పిటిసి సభ్యులు రమణ , రైల్వే కోడూరు జడ్‌పిటిసి సభ్యులు రత్నమ్మ , ఎఎంసి చైర్మన్ లక్కిరెడ్డిపల్లి విశ్వనాథ్ రెడ్డి ,రైల్వే కోడూరు ఎఎంసి చైర్మన్ సుబ్బ రామరాజు, రాయచోటి ఎఎంసి చైర్మన్ వెంకటేశ్వర్లు, వ్యవసాయ సలహా మండల సభ్యులు దీన్నే పాడు రవిరాజు, బోదేశావళి రైతులు, గ్రామస్థాయి సిబ్బంది, సహాయ వ్యవసాయ సంచాలకులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

రైతులకు చెక్‌ను అందజేస్తున్న సుకుమార్‌రెడ్డి

సా...గుతోన్న ఆర్‌బికె భవన నిర్మాణాలు

- 395 కేంద్రాలు మంజూరు
- 209 మాత్రమే పూర్తి
- వివిధ దశల్లో మరికొన్ని భవనాలు

అర్థాంతరంగా ఆగిపోయిన ఆర్‌బికె భవనం

ప్రజాశక్తి - రాయచోటి

రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు అన్ని రకాల సేవలు ఒకేచోట అందించాలనే ఉద్దేశంతో రైతు భరోసా కేంద్రాలు మంజూరు చేసింది. వాటికి సంబంధించిన నిర్మాణాలు నత్తనడకన సాగుతున్నాయి. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లింపుల్లో ఆలస్యం జరుగుతుండడం, కొన్నిచోట్ల స్థలాల సేకరణ ఆలస్యం కావడం, కోర్టు, వివిధ కారణాల వల్ల భవన పనులు మందకొడిగా సాగుతున్నాయి. అన్నమయ్య జిల్లాలో 395 రైతు భరోసా భవనాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 209 కేంద్రాలు మాత్రమే పూర్తయ్యాయి. ఇప్పటికీ కనీసం ఒక్కటి కూడా ప్రారంభం కాలేదు. వాటికి సరైన వసతి లేకపోవడంతో వ్యవసాయశాఖలతోపాటు ఇతర శాఖలకు చెందిన భవనాల్లో తాత్కాలిక వసతి కల్పించారు. ఉపాధి హామీ పథకం (కన్వర్జెన్సీ) నిధులతో సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రైతు భరోసా నిర్మాణ పనుల బాధ్యతను పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగానికి అప్పగించారు. ఒక్కో భవనానికి రూ.21.80 లక్షల చొప్పున జిల్లాలో 395 భవనాలకు రూ .86,33 86.33 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేసి బడ్జెట్ మంజూరు చేశారు. తరువాత టెండర్లు పిలిచి పనులు ప్రారంభించారు. ఒకచోట మాత్రం భూవివాదాలు, కోర్టు , కాంట్రాక్టు ముందుకు రాకపోవడం వంటి వివిధ కారణాలతో పనులు ప్రారంభించలేదు. మట్టి తీసినవి7, పునాదులు 49, గోడలు 34, స్లాబ్ 17, పూతలు74, వివిధ దశలలో 209 నిలిచి పోయాయినాయి. ఇప్పటివరకు 52 శాతం పూర్తయింది. మిగిలినవి పూర్తి కావాలంటే ఇంకెన్ని సంవత్సరాలు పడుతుందోనని పలువురు విమర్శిస్తున్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లు రాకపోవడంతో కాంట్రాక్టర్లు మిగిలిన పనులను వదిలేశారు . రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చేందుకు సరైన ఏర్పాటు లేకపోగా ఇరుకు గదులలో విధులు నిర్వహించేందుకు సిబ్బంది ఇబ్బంది పడుతున్నామని. వ్యవసాయ అధికారులు వాపోతున్నారు. ప్రభుత్వం సెప్టెంబర్ చివరికి నాటికి రైతు భరోసా కేంద్రాలను వందశాతం పూర్తి చేయాలని పేర్కొంటుంది. సకాలంలో రైతు భరోసా కేంద్రాలు పూర్తిస్థాయిలో అవుతాయో లేదో వేచి చూడాలి.

నిర్మాణ పనులు వేగవంతం చేస్తున్నాం



జిల్లాలో రైతు భరోసా భవన నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నాం. మండల ఇంజినీర్లతో సమీక్షించి నిర్మాణాల పురోగతిని తెలుసుకుంటున్నాం. గతంలో బిల్లుల చెల్లింపుల్లో కొంత ఆలస్యం అయింది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. చేసిన పనులకు బిల్లులు వెంటనే విడుదలవుతున్నాయి. చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు పెండింగ్ లేవు. సెప్టెంబర్ చివరికి పూర్తి స్థాయిలో భవన నిర్మాణాలను పూర్తిచేయడానికి చర్యలు తీసుకుంటుకున్నాం.

- కె.జె.ఎస్.చంద్రారెడ్డి, పిఆర్ఎస్ఇ, అన్నమయ్య.

పాఠశాలకు బ్లాక్ బోర్డ్‌ను అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

ప్రభుత్వ పాఠశాలకు బ్లాక్ బోర్డ్ వితరణ

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ మిక్కిలినేని ప్రసాద్ నాయుడు తండ్రి వెంకటప్ప వర్ధంతి సందర్భంగా శనివారం హరి పాపులర్ షూ కంపెనీలో జడ్‌పిహెచ్ఎస్ లక్కిరెడ్డిపల్లి ఉర్దూ పాఠశాలకు బ్లాక్ బోర్డులు అందించారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ నిర్మల్ కుమార్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. రాబోయే రోజులలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి లయన్స్ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. పాఠశాల అసిస్టెంట్ మస్తాన్ మాట్లాడుతూ పాఠశాలకు బ్లాక్ బోర్డులు లేనందున ఇబ్బంది పడే వారమని సమస్యను గుర్తించి బోర్డు అందజేసిన దాతలకు పాఠశాల సిబ్బంది తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పిఎస్ హరినాథ్ రెడ్డి, కోశాధికారి లయన్ వి హరీష్ చంద్ర, లయన్ నారాయణరెడ్డి, నవీన్ కుమార్, హరి పాపులర్ సిబ్బంది పాల్గొన్నారు.

చైతన్య రథయాత్రకు తరలిరండి : 'నల్లారి'

పీలేరు: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'భవిష్యత్తుకు గ్యారెంటీ చైతన్య రథ యాత్ర'ను విజయవంతం చేద్దామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ నియోజ కవర్గంలో 10వ తేదీ సోమవారం ఉదయం 9.30 గంటలకు వాల్మీకిపురంలోని సబ్ జైల్ సమీపం నుంచి ఈ రథయాత్ర ప్రారంమతుందన్నారు. వాల్మీకిపురం బస్టాండ్, తరిగొండ మీదగా గుర్రంకొండ చేరుకుని, అక్కడి మధు ఫంక్షన్ హాల్‌లో భోజన విరామం తర్వాత సాయంత్రం యల్లుట్లలోని విడిది కేంద్రం వద్ద జరిగే రచ్చబండలో భవిష్యత్తు గ్యారంటీ బస్సు యాత్రను ఉద్దేశించి ప్రసంగం ఉంటుందని చెప్పారు. నియోజకవర్గ నాయకులు, మండల, గ్రామ అనుబంధ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులందరూ పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

లోహిత్ లక్ష్మి నారాయణ సెంచరీ

కడప:ఎసిఎ సౌత్‌జోన్ అండర్-19 మల్టీ డే క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా వై.ఎస్ రాజారెడ్డి ఎసిఎ స్టేడియంలో నిర్వహిస్తున్న మ్యాచ్‌లో చిత్తూరు జట్టుకు చెందిన సి. లోహిత్ లక్ష్మి నారాయణ సెంచరీ (118 పరుగులు) చేయడంతో కర్నూలుపై మొదటి ఇన్నింగ్స్‌లో చిత్తూరు జట్టు ఆధిక్యత సాధించింది. ఈ మ్యాచ్ లో మొదటి ఇన్నింగ్స్‌లో కర్నూలు జట్టు 284 పరుగులు చేసింది. వికెట్ నష్టపోకుండా 12 పరుగుల ఓవర్ నైట్ స్కోరుతో రెండవ రోజు బ్యాటింగ్ ప్రారంభించిన చిత్తూరు జట్టు 93.0 ఓవర్లలో 9 వికెట్లు నష్టానికి 313 పరుగులు చేసింది. ఆ జట్టులోని సి. లోహిత్ లక్ష్మీనారాయణ అద్భుతంగా బ్యాటింగ్‌లో రాణించాడు. 127 బంతులను ఎదుర్కొని 20 బౌండరీల సహాయంతో 118 పరుగులు చేశాడు, కె. రెడ్డి రుషీల్ 45 పరుగులు చేశాడు. కర్నూలు జట్టులోని ఎం. దినేష్ కుమార్ 4 వికెట్లు తీసుకున్నాడు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

ధర్నాను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - రాయచోటి

ఈ నెల 15న ఉదయం 10 గంటలకు విజయవాడ ధర్నా చౌక్ వద్ద నిర్వహించబోయే ధర్నాను జయప్రదం చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఉమ్మడి కడప జిల్లా కార్యదర్శి రవిశంకర్, ఉపాధ్యక్షులు రెడ్డయ్య పేర్కొన్నారు. సోమవారం స్థానిక అంబేద్కర్ ఫెక్లీ వద్ద ధర్నా కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ఖనిజ సంపదను, సహజ వనరులను, ప్రజల భాగస్వామ్యంతో ఏర్పడిన ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు తెగనమ్ముతున్న పాలకులు తమను తాము దేశభక్తులుగా ప్రకటించుకుంటున్నారున్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తున్న ప్రజాస్వామిక వాదులపై క్రూరమైన చట్టాలను మోపి సంవత్సరాల తరబడి జైల్లో నిర్బంధిస్తున్నారుని ఆరోపించారు. అన్యాయంగా అమాయకులను వేధిస్తూ వారి హక్కులకు భంగం కలిగిస్తున్నారున్నారు. ప్రభుత్వాలకు వ్యతిరేకమైన భావజాలం కలిగిన కవులు, కళాకారులు, రచయితలు, మేధావులు, జర్నలిస్టులు, ప్రొఫెసర్లపై, ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రజాసంఘాల నాయకులపై ఉ.పా కేసులు పెట్టి జైళ్లలో నిర్బంధిస్తున్నారని వాపోయారు. వారి తరపున న్యాయపోరాటం చేస్తున్న లాయర్లను కూడా వదలడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోజగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కుల నిర్మూలనాపోరాట సమితి, పౌరుహక్కుల సంఘం, చైతన్య మహిళా సంఘం, ప్రజా కళామండలి, దేశభక్త ప్రజాతంత్ర ఉద్యమం, అమరుల బంధుమిత్రుల సంఘం, విరసం, ప్రగతిశీల కార్మిక సమాఖ్యకు చెందిన నాయకులపై రాష్ట్రంలోని వివిధ పోలీస్ స్టేషన్లలో తప్పుడు ఆరోపణలతో కేసులు పెట్టారున్నారు. తెలంగాణలో దుర్మార్గమైన, అన్యాయమైన, వింతైన ఆరోపణలతో తెలంగాణలోని 'తాడ్వాయి' పోలీస్ స్టేషన్ పరిధిలో 152 మందిపై కేసు రిజిస్టర్ చేశారున్నారు. ప్రొఫెసర్ హరగోపాల్, పద్మజ, పౌర హక్కుల సంఘం నాయకులు నారాయణరావు, గడ్డం లక్ష్మణ్‌తో పాటు జర్నలిస్టులు, కళాకారులు, రచయితలతో సహా ప్రతిపక్ష నాయకులపై కూడా కేసులు నమోదు చేసి తీవ్ర నిర్బంధాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి ఎం.రవిశంకర్, చైతన్య మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.ఝాన్సీ లక్ష్మి, ఆదిరెడ్డి నాయక్, బి.సి.సంఘం నాయకులు ఆంజనేయులు, దళిత సంఘం నాయకులు బండపల్లి రవి, పామయ్య, నారాయణ పాల్గొన్నారు.

పోరుబాట

ప్రజాదృష్టి

జిల్లాలో కార్మికుల శంఖారావం మోగుతోంది. ఆప్కాస్ ఉద్యో గులను రెగ్యులర్ చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమం ఊపందుకుంది. 2014 జూన్ రెండవ తేదీ నాటికి ఐదేళ్లు నిండిన కాంట్రాక్టు ఉద్యో గులను రెగ్యులర్ చేస్తామనడం సమంజసం. హర్షణీయమే. ఇటువంటి తరహాలోనే ఆప్కాస్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనే న్యాయమైన డిమాండ్ పట్ల ఎందుకు స్పందిం చడం లేదో పాలకులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంరక్షణకు ఆప్కాస్ పేరుతో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాల్సిన అవ సరం ఉంది. కార్పొరేషన్ ఏర్పాటు చేశామనే పేరుతో ఆప్కాస్‌లోని ఉద్యోగుల ప్రయోజనాల్ని విస్మరించడం బాధాకరం. ఇటువంటి పరిస్థితుల నేపథ్యంలో ఆరు రోజులుగా జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ ఎదుట ఆప్కాస్ ఉద్యోగులు వినూత్న రీతుల్లో నిరసన ప్రదర్శనలు చేస్తున్న తీరు అపూర్వం. అభినందనీయం. పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేసిన తరహాలోనే ఇక్కడా చేయాలనే న్యాయమైన డిమాండ్‌ను పాలకులు ఆలకించాల్సి ఉంది. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో అడిగిన వారికి అడిగిన చందంగా వాగ్దానాలు చేసిన పాలకులు, గద్దెనెక్కిన తర్వాత మరి చిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇప్పటికే 98 శాతం హామీలను నెరవే ర్చామని చెప్పుకుంటున్న పాలకులు ఆప్కాస్ ఉద్యోగులను ఎందుకు రెగ్యులర్ చేయడం లేదో సమాధానం చెప్పాల్సి ఉంది. 2024 సార్వత్రిక ఎన్నికలు తరుముతున్న నేపథ్యంలో కార్మిక నాయకత్వం ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలి. పోరాటాల ద్వారానే ఫలితాలు ఉంటాయనే చారిత్రక సత్యాల్ని పోరాటకారులు గమనంలో ఉంచుకోవాలి. కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఒకలా, ఆప్కాస్ ఉద్యోగులకు మరోలా చూడడం వివక్షను చూపించడమే అవుతుంది. ఇటువంటి వివక్ష, బానిసత్వాలకు వ్యతిరేకంగా ఆదిమ యుగం నుంచి ఆధునిక డిజిటల్ యుగం రూపు దాల్చే వరకు పోరాటమే ఇరుసుగా నడకసాగిందనే సత్యాన్ని కార్మిక శ్రేణులకు నూరిపోయాలి. ఇటువంటి సజీవ సత్యాలే ఉద్యమాల్ని మరింత ఉవ్వెత్తిన ఎగిసి పడేలా చేస్తాయని చెప్పవచ్చు.లేనిపక్షంలో భవిష్యత్ తరాలు నష్టపోతా యనే స్పృహను కలిగి నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చదువు, పనిసామర్థ్యం అంశాల్లో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులి ద్దరిదీ ఒకేతరహాలో ఉన్నప్పటికీ ఒకరికి ఒకలా, మరొకరి మరోలా చేస్తామనడం నాగరిక సమాజానికి మాయనిమచ్చగా మిగిలిపోనుంది. ఇటువంటి వ్యత్యాసాల్ని, వివక్షల్ని బానిస బతుకులకు విముక్తి పోరాటాల రూపంలోనే అన్వేషించాల్సి ఉందనే సత్యాన్ని అర్థ మయ్యే లా విడమరిచి చెప్పాలి. ఇటువంటి తిరోగమన విధానాల్ని ఐకమ త్యంతో సమర్థవంతంగా తిప్పికొట్టి తీరాల్సిందే. ఇందుకు కార్మిక లోకమంతా ఉవ్వెత్తున ఉమ్మడిగా కదిలితేనే ప్రయోజనం. లేనిపక్షం లో మరో సార్వత్రిక ఎన్నిక వచ్చే వరకు బానిస, వివక్షలనే సంకెళ్ల లోనే మగ్గిపోవాల్సి వస్తోందనే సత్యాన్ని గమనంలో ఉంచుకోవాలి. పోరాడితేపోయేవి బానిస సంకెళ్లు తప్పా మరేమీ లేదనే సత్యాన్ని పోరాట నాయకత్వం ఎలుగెత్తి చాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

- ప్రజాశక్తి - కడప ప్రతినిధి

వాలంటీర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్‌డిఒ రంగస్వామి

పిల్లలను బడిలో చేర్పించాలి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-రామాపురం

బడికి వెళ్లకుండా ఇంటి వద్ద ఉన్న 18 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించి వారిని పాఠశాలలో చేర్పించాలని ఆర్‌డిఒ రంగస్వామి వాలంటీర్లకు సూచించారు. మండలంలోని గోపగుడపల్లి పంచాయతీ గ్రామ సచివాలయంలో శనివారం వాలంటీర్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రాప్ అవుట్ 0 నుంచి 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలు మండల వ్యాప్తంగా 1160 మంది ఉన్నారని అన్నారు. వాలంటీర్లకు కేటాయించిన గ్రామాల పరిధిలోని కుటుంబాల వద్దకు వెళ్లి డ్రాప్‌అవుట్ పిల్లలను గుర్తించి వారిని వయసును బట్టి పాఠశాలల్లో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సుస్మిత, ఎంపిడిఒ హైదర్‌వల్లి, ఎంఇఒ రామకృష్ణుడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైలు నుంచి పడి వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-నందలూరు

రైల్లో నుంచి కింద పడి ప్రయాణీకుడికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం నందలూరు రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి రైల్వేపోలీసు వివరాల మేరకు.. చెన్నై నుంచి ముంబైకి వెళ్లే సూపర్‌ఫాస్ట్ రైలు నందలూరు ఫ్లాట్‌ఫాంపై స్లో కావడంతో అందులో ప్రయాణిస్తున్న పూణేకు చెందిన ప్రయాణికుడు తాగునీటి కోసం రైలు నుంచి దూకడంతో గాయ పడినట్లు తెలిపారు. విషయాన్ని గమనించి పోలీసులు వెంటనే రైలును ఆపి ప్రయాణికుడికి వైద్య పరీక్షలు నిర్వహించి అదే రైలులో పంపించినట్లు తెలిపారు.

వ్యవసాయ బావుల వద్ద మోటార్లు చోరీ

- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని సుద్దమల పంచాయతీ, తొట్టెలపల్లి పంచాయతీ ముగిరెడ్డిగారిపల్లి గ్రామాలలో గుర్తు తెలియని వ్యక్తులు రైతుల వ్యవసాయ బోర్లు బావులు వద్ద ఏర్పాటుచేసిన మోటర్లు, వైర్లు చోరీ చేశారని బాధితులు రైతులు శ్రీరాములు, జయరామ్, నరసింహులు, రెడ్డయ్య, చిన్న నరసయ్య, కృష్ణ, రాఘవరెడ్డి, హుస్సేన్, లక్ష్మయ్యలు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు మోటారు వైర్లు తీసుకోవడం వల్ల వ్యవసాయం సాగు చేసుకోవడం చేయాలంటే ఇబ్బందిగా ఉందని రైతులు లబోదిబో మంటున్నారు. గతంలో కూడా తమ గ్రామాలలో వ్యవసాయ బావులు బోర్లు వద్ద వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని చోరీ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

సిఐటియు జిల్లా అధ్యక్షుడికి ప్రమాదం

ప్రజాశక్తి-ఓబులవారిపల్లి

చంద్రశేఖర్‌ను పరామర్శిస్తున్న నాయకులు

రోడ్డు ప్రమాదంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్.చంద్రశేఖర్‌కు గాయాలయ్యాయి. మండల పరిధిలోని మంగంపేట ఎపిఎండిసి నుంచి బైక్‌లో పిపిఎండిసి అవుట్ సోర్సింగ్, ట్రైనీ కార్మిక పోరాట యూనియన్ నాయకులతో కలసి ద్విచక్రవాహనంపై రాజంపేటకు బయలు దేరుతుండగా పుల్లంపేట వద్ద ద్విచక్ర వాహనం ప్రమాదానికి గురై గాయపడినట్లు పోరాటకమిటి జెఎసి కన్వీనర్ ఆర్.వెంకటేష్ తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయనకు ఎడమచేయి విరగడంతో పాటు కాళ్లకు గాయాలైనట్లు తెలిపారు. వెంటనే రాజంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు.

రైతులకు బీమా విడుదల

ప్రజాశక్తి-రామసముద్రం

వైఎస్‌ఆర్ పంటల బీమా థకం కింద ఖరీఫ్-2022 లో వేరుశనగ, టమోటా పంటలు వేసి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం బీమా పరిహారం విడుదల చేసినట్లు వ్యవసాయ అధికారి మోహన్‌కుమార్ తెలిపారు. మండల వ్యాప్తంగా వేరుశనగ పంట నష్టపోయిన రైతులు 2149 మందికి 2011 ఎకరాలకు రూ.38,87,346 బీమా విడుదల చేసినట్లు తెలిపారు. టమోటా పంట నష్టపోయిన రైతులు 1905 ఉండగా 1996 ఎకరాలకు గాను రూ.3,50,568 ప్రభుత్వం విడుదల చేసినట్లు తెలిపారు.

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్

వైఎస్‌ఆర్ అగ్రి టెస్ట్ ల్యాబ్ ప్రారంభం

ప్రజాశక్తి-రాజంపేట రూరల్

అన్నదాతలను దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా వై.ఎస్.రాజశేఖరరెడ్డి పేరుతో డాక్టర్ వైఎస్‌ఆర్ ఇంటిగ్రేటెడ్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్స్‌ను మంజూరు చేశారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండలంలోని ఎర్రబెల్లి గ్రామంలో రూ.62లక్షలతో ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ ల్యాబ్‌ను జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డితో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్‌ఆర్ వ్యవసాయ శాఖ ఇంటిగ్రేటెడ్ టెస్టింగ్ ల్యాబ్‌లో రైతులు విత్తనాలనాణ్యత, ఎరువుల నాణ్యత, పరీక్షలను ఉచితంగా చేసుకోవచ్చునని తెలిపారు. పాడి పరిశ్రమ రైతులు తమ పశువులకు మేకలకు, గొర్రెలకు కోళ్లకు, కుక్కలకు ఎలాంటి వ్యాధులు సోకినా వాటికి సంబంధించిన పరీక్షలన్నీ ల్యాబ్‌లో ఉచితంగా చేస్తారని చెప్పారు. రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు కొండూరు శరత్‌కుమార్‌రాజు, చొప్ప ఎల్లారెడ్డికి వ్యవసాయశాఖ ఎడి రమేష్‌బాబు, పశుసంవర్ధకశాఖ ఎడి ప్రతాప్, గ్రామసర్పంచ్ పెంచలయ్య, విశ్వనాథరాజు, కౌన్సిలర్ పసుపులేటి సుధాకర్, ఉపసర్పంచ్ రుద్రరాజు, ఎంపిటిసి సభ్యులు మధు, మాజీ ఎంపిటిసి రెడ్డయ్య, రాజా, శివయ్య దండుగోపి, ఆర్‌బికె సిబ్బంది పాల్గొన్నారు.

బస్సు సర్వీసు పునఃప్రారంభించాలని వినతి

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఉద్యోగులకు, ప్రయాణికులకు వీలుగా ఉన్న ఎర్రగుంట్ల-ఆర్‌టిపిపి బస్సు సర్వీసును కొనసాగించాలని ఆర్‌టిపిపి యూనియన్ నాయకులు సాంబశివారెడ్డి శనివారం ప్రొద్దుటూరు డిపో మేనేజర్ మల్లికార్జున్‌రెడికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలాపురం, ఎర్రగుంట్ల, చిలమకూరు తదితర ప్రాంతాల నుండి ఆర్‌టిపిపికి డ్యూటీ నిమిత్తం బయలు దేరే కాంట్రాక్ట్ కార్మికులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కరోనా సమయం కన్నా ముందు ఎర్రగుంట్ల నుండి చిలమకూరు మీదుగా ఆర్‌టిపిపికి ప్రతిరోజు ఉదయం ఆర్టీసి బస్సు సమయానికి అనుకూలంగా ఉందేదన్నారు. కరోనా సమయంలో ఉన్న బస్సును తొలగించారన్నారు. కాంట్రాక్ట్ కార్మికులు సొంత వాహనాల్లో వెళ్లలేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇందుకు డిఎం స్పందిస్తూ అన్ని అవకాశాలు పరిశీలించి తప్పకుండా ఆర్టీసి బస్సును పునఃప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు.

ఘనంగా వైఎస్‌ఆర్ జయంతి

వైఎస్‌ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే, జడ్‌పి చైర్మన్

ప్రజాశక్తి-రాజంపేట రూరల్

వైఎస్‌ఆర్ కలలు కన్న సంక్షేమ రాజ్యాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్థాపిస్తున్నారని ఎమ్మెల్యే మేడా మల్లికార్జున్‌రెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమరనాథరెడ్డిలు తెలిపారు. శనివారం వైఎస్.రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా పాత బస్టాండ్‌లోని వైఎస్‌ఆర్ సర్కిల్లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. నాయకులతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద, మధ్య తరగతి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. కార్యక్రమంలో ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ, 108, ఉచితగృహాలు వంటి సంచలనాత్మకమైన సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు. కార్యక్రమంలో నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు, వైసిపి కన్వీనర్లు పాల్గొన్నారు. **నందలూరు :** వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను ఎంపిపి మేడా విజయ భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ కూడలిలోని వైయస్సార్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి గడికోటఉష, సుబ్బారెడ్డి, మాజీ ఎంపిపి లక్ష్మీనరసయ్య, రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గొబ్బిళ్ళ శ్రీనాథ్, నాయకులు అన్నం నాగేంద్ర, సర్పంచ్ జంబుసూర్యనారాయణ, మండల కో-ఆప్షన్ సభ్యుడు కలీం, గడికోట సుబ్బారెడ్డి, అరిగెల సౌమిత్రి, గుణయాదవ్, సోమిశెట్టి ప్రభాకర్, నడివీధి సుధాకర్, నరసయ్య, ఆర్ముగం విశ్వనాధ్, నాగ సుబ్బయ్య, షావల్లి, మంచా మురహరి, అరిగె నాని పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** కీ.శే. వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 74వ జయంతి సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఆయన చిత్రపటానికి ఆస్పత్రి కమిటీ డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో పూల మాల వేసి నివాళి అర్పించారు. కేక్ కట్ చేసి రోగులకు పాలు, బ్రెడ్, పండ్లు, బిస్కె ట్లు పంపిణీ చేశారు. పట్ట ణంలోని జ్యోతి చౌక్‌లో వైసిపి నాయ కులు జివి రామకృష్ణ నక్క సంతోష్, అభిలాష్ రెడ్డి, బొమ్మసాని నవీన్, ప్రదీప్, శంకర్ రెడ్డి, కంచి సురేం దర్ రెడ్డి, రాజారెడ్డి, అలాగే బీరంగి గ్రామం నందు వైయస్‌ఆర్ జయంతి నిర్వహించారు. **లక్కిరెడ్డిపల్లి :** వైఎస్‌ఆర్ జయంతి సందర్భంగా మూడు రోడ్ల కూడలిలో వైఎస్ కాంస్య విగ్రహానికి వైసిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్‌అమీర్, సర్పంచ్ వెంకట నారాయణరెడ్డి, ఎంపిటిసి లక్ష్మీనారాయణ, దస్తగిరి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, మైనార్టీ నాయకులు చాన్‌బాషా, జాకీర్, బాబ్జాన్, నబీ, రవిఆచారి, రమణ, సైమన్, దుర్గయ్య, సెల్వరాజ్ పాల్గొన్నారు. **కలకడ :** స్థానిక బస్టాండ్‌లో వైఎస్‌ఆర్ చిత్ర పటానికి ఎంపిపి శ్రీదేవి రవికుమార్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నడించర్ల పంచాయతీ ఎస్‌సి హాస్టల్లో విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్‌ను పంపిణీ చేశారు. కార్య క్రమంలో పార్టీ కన్వీనర్ కమలాకర్‌రెడ్డి, కోన సర్పంచ్ రాజగోపాల్ రెడ్డి , కలకడ సర్పంచ్, సచివాలయ కన్వీనర్ మోహన్‌రాజా, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, ఉప సర్పంచ్ తోట శివసాయిలు పట్టణంలోని టోల్గేట్ సెంటర్ వద్ద వైఎస్‌ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు అనంతరం పేదలకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు. కార్య క్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకు మార్‌రెడ్డి, నాయకులు పి.విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా టూరి జం డైరెక్టర్ సుధాకర్‌రాజు, ఎపి టూరిజం డైరెక్టర్ మందల నాగేంద్ర, మైనార్టీ ఫైనాన్స్ డైరెక్టర్ ముజీబ్, జడ్పిటిసి రత్నమ్మ, జిల్లా కో-ఆప్షన్ సభ్యులు అన్వర్‌బాషా, పట్టణ కన్వీనర్ రమేష్, ఆర్.వి.రమణ, నందబాల, కొప్పల శంకరయ్య, మైనార్టీ నాయకులు సయ్యద్ ఆదామ్, కరీముల్లా, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు. **పీలేరు :** వైసిపి మండల కన్వీనర్ దండు జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంలో వైఎస్ జయంతి వేడుకలు నిర్వహిం చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జివి.శ్రీనాథ్‌రెడ్డి, ఎంపిపి కంభం సతీష్ కుమార్ రెడ్డి, సర్పంచ్ డాక్టర్ షేక్ హబీబ్‌బాషా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా సాంస్కృతిక పర్యాటక శాఖ బోర్డు సభ్యుడు షేక్ షాకీర్ బాషా, జిల్లా పరిషత్ కో-ఆప్షన్ సభ్యుడు ఎస్‌ఎండి షఫీ, ఎఎంసి చైర్మన్ చంద్రగిరి పాల్గొ న్నారు. **తంబళ్లపల్లె :** మండలంలో ఊరువాడ వైఎస్‌ఆర్ 74వ జయంతి వేడుకలు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. సిద్ధారెడ్డిగారిపల్లి క్రాస్‌రోడ్ కూడా మహానేత వైఎస్‌ఆర్ విగ్ర హానికి పూలమాలలతో ప్రత్యేక పూజలు చేసి నివాళులర్పిం చారు. కేక్‌కట్ చేసి పండ్లు కేక్ పంచిపెట్టారు. నాయకులు మాట్లా డుతూ.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా లేదా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా రైతుబాంధవుడిగా పాలన సాధించి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో చరగనిముద్ర వేసుకు న్నార న్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి నారాయణరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ చౌడేశ్వర్ , మల్లయ్య కొండ చైర్మన్ కె ఆర్ మల్ రెడ్డి , సర్పంచుల సంఘం అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, ఆర్‌బికె చైర్మన్ రెడ్డి మల్ రెడ్డి, వైయస్ ఎంపిపి కరీం, నాయకులు సురేంద్ర, జమాల్ బాషా, రామ్మూర్తి, మల్లికార్జున, వైవి రమణారెడ్డి, శివారెడ్డి, స్టూడియో మురళి, రెడ్డప్పరెడ్డి, పాల్గొన్నారు. **కలికిరి :** ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో ఉన్న వైఎస్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి, ఎంపిపి వేంపల్లి నూర్జహాన్, జడ్‌పిటిసి పద్మజ, లోకవర్ధన్, ఎస్‌సి సెల్ నాయకులు, ఎస్‌టిడి హరి, మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ ఇక్బాల్‌అహ్మద్, మాజీ మార్కెపేడ్ చైర్మన్ నల్లారి తిమ్మారెడ్డి, సర్పంచ్ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** పట్టణంలోని నీరుగట్టు వారిపల్లి మార్కెట్ యార్డులో చైర్మన్ తట్టి శారదమ్మ, శ్రీనివా సులురెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ జయంతి వేడుకలు జరుకు న్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఈ వేడుకలకు హాజర య్యారు. కార్యక్రమంలో ఎపిఎండిసి చైర్మన్ జి.షమీం అస్లాం, మున్సిపల్ చైర్మన్ వి.మనూజా రెడ్డి, వైస్ చైర్మన్లు జింకా వెంకట చలపతి, నూర్ ఆజామ్, నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల కేంద్రంలోని కడప-చెన్నై బైపాస్ రోడులో వైఎస్.రాజశేఖరరెడ్డి విగ్రహా నికి ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివా సులురెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఎంపిపి మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిన ఏకైక నాయకుడు వైఎస్‌ఆర్ అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి జైశంకర్ నాయు డు, సుద ర్శన్‌రెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి, భోగ పార్థ సారథి, రాజారెడ్డి, సిద్ధారెడ్డి, సామరాంబాబు, బికె మణి, ఎంపిటిసి ఆలం చంగయ్య, శివకుమార్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కలకడ : కేక్ కట్ చేస్తున్న ఎంపిపి శ్రీదేవి రవికుమార్

తంబళ్లపల్లి : వైఎస్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న నాయకులు, కార్యకర్తలు

భవిష్యత్తుకు భరోసా బస్సు యాత్రలో 'చమర్తి'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

టిడిపి భవిష్యత్తుకు భరోసా అనే పేరుతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బస్సు యాత్ర పుంగనూరులో శనివారం ప్రారంభమయ్యాయింది. ఈ కార్యక్రమంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి, టిడిపి పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి (చల్లా బాబు), నియోజకవర్గ అబ్జర్వర్ భాస్కర్‌తో కలిసి నియోజకవర్గ టిడిపి నాయకులు చమర్తి జగన్మోహన్‌రాజు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం భరోసా పేరుతో చంద్రబాబు బస్సు యాత్రకు శ్రీకారం చుట్టడం ఎంతో గొప్ప విషయ మన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న దృఢ సంక ల్పంతో ప్రవేశపెట్టనున్న పథకాల గురించి ప్రజలకు వివరించేందుకు బస్సు యాత్ర ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు భరోసా కల్పిస్తూ రాష్ట్ర భవిష్యత్తును గాడిలో పెట్టాలని రైతులకు, యువతకు, ప్రతి ఒక్కరికి భరోసా కల్పిస్తూ బస్సు యాత్ర చేపట్టడం జరిగిందన్నారు. బస్సు యాత్ర పుంగనూరు నుండి ప్రారంభమై అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా సాగుతుందన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం ఈబస్సు యాత్రలో నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

బస్సు యాత్రలో పాల్గొన్న చమర్తి జగన్మోహన్‌రాజు

కుక్కకాటుతో మహిళకు తీవ్ర గాయాలు

- పట్టణ ప్రజలకు తప్పని కుక్కల బెడద

ప్రజాశక్తి-బి.కొత్తకోట

చికిత్స పొందుతున్న మహిళ

పట్టణంలోని వాయలవంకకు చెందిన అనురాధ అనే మహిళపై కుక్క దాడిచేయడంతో తీవ్రంగా గాయపడింది. గమనించిన స్థానికులు ఆ మహిళను హుటాహుటిన బి.కొత్తకోట ప్రభు త్వాసుపత్రికి తరలించారు. ఒక్కరోజులో నలుగురు కుక్క కాటుకు గురికావడంతో పట్టణ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గత కొంత కాలంగా కుక్కల బెడదపై మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించకపోవడం శోచనీయమని ప్రజలు వాపోతున్నారు. రోజురోజుకు కుక్క కాటుకు గురవుతున్న వారి సంఖ్య పెరుగుతోందని, ఇప్పటికైనా నగర పంచాయతీ కమిషనర్ నరసింహప్రసాద్ ఈ సమస్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి కుక్కలను జనసంచారం లేని చోట వదిలేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్కల నివారణకు చర్యలు : కమిషనర్

పట్టణంలో కుక్కల బెడదతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని,అవి తమపై దాడి చేసి గాయపరుస్తున్నాయని ప్రజల విజ్ఞప్తి చేశారని కమిషనర్ నరసింహప్రసాద్ తెలిపారు. పట్టణంలో ఇప్పటికే కుక్కలను నివారిం చేందుకు చర్యలు చేపట్టామని, కుక్కల సంచారం ఎక్కువ ఉన్న వీధులను గుర్తించి ఆ కుక్కలను దూరప్రాంతంలో వదిలి వచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల శ్రేయస్సుకు తొలి ప్రాధాన్య తనిస్తున్నామని అన్నారు.

మరోమారు వైసిపిని ఆదరించండి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-నిమ్మనపల్లె

పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డిని మరో మారు ఆదరించిఅండగా నిలవాలని ఎమ్మెల్యే నవాజ్‌బాషా కోరారు. శనివారం తవళం పంచాయితీలోని కుమ్మరపల్లె, నాయనవారిపల్లె, నల్లం వారిపల్లె గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డిశేఖర్‌రెడ్డి, మండల వైసిపి ఇన్‌ఛార్జి ఆర్‌ఐ.రమణారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులను కలిశారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వాటి ద్వారా ఆ కుటుంబం పొందిన లబ్ధిని వివరించారు. బుక్‌లెట్ ను వారికి అందించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిమెంట్ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణం, మంచినీటి కొళాయిలు ఏర్పాటు, పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరు, రెవిన్యూ సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. మదనపల్లి నుంచి తవళం మీదుగా నిమ్మనపల్లెకు ఆర్‌టిసి బస్సు సర్వీస్ సరైన సమయానికి లేదని, పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు ,రైతులు ఇబ్బంది పడకుండా బస్సు వేళలు మార్చాలని కోరారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజల కోసం పనిచేస్తున్న వైఎస్‌ఆర్సిపి ప్రభుత్వానికి మద్దతు పలికి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పం చ్‌లు సుబ్రమణ్యం, చెంద్రాయుడు, యుగంధర్ రెడ్డి,గోపాలకృష్ణ, శంకర, గంగాధర, రవి, రమేష్, రవీంద్ర, లక్ష్మన్న ఎస్‌ఐ రామకృష్ణ, అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే నవాజ్‌బాషా

విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే ఉద్యమం

ప్రజాశక్తి - వేంపల్లె

ప్రజల నడ్డి విరుస్తున్న విద్యుత్ ట్రూ అప్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలను వెంటనే రద్దు చేయక పోతే ఉద్యమం తప్పదని అఖిల పక్ష నాయకులు హెచ్చరించారు. స్థానిక విద్యుత్ సబ్ డివిజనల్ ఇంజనీర్ ఆఫీస్ సిబ్బందికి వినియోగదారుల నుంచి సేకరించిన సంతకాలు వినతి పత్రాన్ని అఖిలపక్ష నాయకులు అందజేశారు. కార్యక్రమంలో పిసిసి మీడియా చైర్మన్ తులసిరెడ్డి, సిపిఐ పులివెందుల ఏరియా కార్యదర్శి వెంకటరాములు, సిపిఐ పులివెందుల ఏరియా సహాయ కార్యదర్శి కొత్తకాల్వ బ్రహ్మం, టిడిపి నాయకుడు గొటూరు నాగభూషణం, ఆమ్‌ఆద్మీ పార్టీ జిల్లా కో-ఆర్డినేటర్ రహంతుల్లా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ ప్రవేటీకరణలో భాగంగా చేపట్టిన వ్యవసాయ మోటర్లకు స్మార్ట్ మీటర్లు విధానాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలకు తిలోదకాలు ఇచ్చి ఎడాపెడా విద్యుత్ ఛార్జీలు పెంచుతోందన్నారు. రాష్ట్రంలో 1.89 కోటి మందికి స్మార్ట్ మీటర్లను బిగించి రూ.13,500 కోట్లు వృథా ఖర్చులతో ప్రజలపై బాదుడుకు సిద్ధమైందన్నారు. పెంచిన అదనపు ఛార్జీలను వెనక్కి తీసుకోకపోతే రైతులు, వినియోగ దారులను సంఘటితం చేసి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమానికి శ్రీకారం చుట్టుతామని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉత్తన్న, నరసింహారెడ్డి, సుబ్రమ ణ్యం, సిపిఐ కార్యక్రమంలో బాషా, మురళి, జగ్గరయ్య, అంజనప్ప, ఆమ్‌ఆద్మీ పార్టీ మండల నాయకులు గౌస్ బాషా, మడక శ్రీనివాసులు, రవికుమార్, టిడిపి నాయకులు మహబూ బ్ షరీఫ్, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

చేరికలు గ్రూపు రాజకీయాల్లో భాగమే

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

రెండు రోజుల క్రితం టిడిపిలో జరిగిన చేరికలు వర్గరాజకీయాల్లో భాగమే అని మున్సిపల్ వైస్ చైర్మన్ బంగారెడ్డి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ వైసిపికి నష్టంలేదూ.. టిడిపికి లాభం లేదన్నారు. ప్రొద్దుటూరులో టిడిపిలో ఏడు వర్గాలున్నాయని టిడిపికి చెందిన నాయకులే ఒక వర్గం నుండి మరో వర్గంలోకి చేరారన్నారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జబీవుల్లా గతంలో టిడిపిలోనే వరదరాజులరెడ్డి వర్గంలో కొనసాగుతున్నారని తెలిపారు. 22వ వార్డు కౌన్సిలర్ మహ్మద్‌గౌస్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిచినప్పటికీ ఆయన తండ్రి మహమూద్ మంచితనం అభిమానాన్ని గుర్తించి వైసిపిలో చేర్చుకున్నామన్నారు. మహమూద్ కరోనాతో మృతి చెందాడని గుర్తు చేశారు. గౌస్ వ్యవహారం అనుకూలంగా లేకపోవడంతో పార్టీ నుండి సస్పెన్షన్‌కు గురయ్యారన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ముక్తియార్ 2015-16లో వైసిపిలో కొనసాగారన్నారు. వీరంతా టిడిపిలోనే వరద వర్గంలో కొంత మంది ముక్తియార్ వర్గంలో కొంత మంది కొనసాగుతూ ఉండి వారి వ్యక్తిగత కారణాలతో పక్కచూపులు చూస్తున్న తరుణంలో పవీణ్‌కుమార్‌రెడ్డి చంద్రబాబు వద్ద వీరికి పార్టీ కండువా కప్పి ఫోటోలకు ఫోజులిచ్చారన్నారు. వీరిలో ఎవరైనా 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాదరెడ్డి గెలుపునకు కృషి చేశారని నిరూపిస్తే తాను వైస్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని అన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు ఇర్ఫాన్‌బాషా, జీలానిబాషా, నాయకులు పాల్గొన్నారు.

డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

డెంగీపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లి

సీజనల్ వ్యాధుల్లో ప్రాణాంతకమైన డెంగీ వ్యాధి పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎంపిహెచ్ఒ రమణ తెలిపారు. డెంగీ నివారణ మాస ఉత్సవాలలో భాగంగా శనివారం కోసువారిపల్లి పంచాయతీ లో వడ్డిపల్లెలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. డెంగీ వ్యాధి పట్ల తీసుకోవాల్సిన చర్యలు వివరించారు. దోమల నివారణకు ఇంటి పరిసరాలలో మురుగునీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలన్నారు. రాత్రివేళల్లో దోమ తెరలు ఉపయోగించాలన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. జ్వరం బారిన పడిన వెంటనే ప్రభుత్వ ఆస్పత్రిలో రక్త పరీక్ష చేయించుకొని వైద్య చికిత్సలు పొందాలన్నారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఎస్ అమరావతి ఎఎన్ఎం ప్రమీల, అంగన్వాడీ కార్యకర్తలు సుజాత, ప్రభావతి ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో సమస్యలు పరిష్కారం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ రఫిక్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని సచివాలయం-4 పరిధిలోని సిబ్బందితో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ అకౌంట్ ఆఫీసర్ బి.రమాదేవి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రజా సమస్యలను తెలుసుకొని వెంటనే పరిష్కరించడానికి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తీసుకొచ్చిం దన్నారు. సమిష్టి కృషితో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సచివా లయం కన్వీనర్లు కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి, సిఆర్ చిన్నికృష్ణ,హౌసింగ్ సొసైటీ ఉపాధ్యక్షుడు కంచి సురేందర్ రెడ్డి, మరియు విఆర్‌ఓ హైదర్, వెల్ఫేర్ శ్రీనివాసులు, పంచాయతీ వాలంటీర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న తహశీల్దార్ రఫిక్ అహ్మద్

క్రైం కార్నర్

ఫొటోలను మార్ఫింగ్ చేసి వేధింపులు

- యువకుడికి పోలీసులు కౌన్సెలింగ్

ప్రజాశక్తి-బి.కొత్తకోట

యువతి ఫోటోలను మార్ఫింగ్ చేసి పెళ్లి సంబంధాన్ని చెడగొట్టాడు ఓ యువకుడు. బాధిత యువతి దిశ ఎస్ఓఎస్‌కు ఫిర్యాదు చేసింది. ఈ సంఘటన బి.కొత్తకోట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు.. బి.కొత్తకోటలో నివాసముండే ముజామిల్, బాధిత యువతి గతంలో ప్రేమించుకున్నారని తెలిపారు. యువకుడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన యువతి దూరంగా ఉంటోందని చెప్పారు. ఇంట్లో పెద్దలు చూపించిన వ్యక్తినే పెళ్లి చేసుకుంటానని యువతి స్పష్టం చేసినట్లు చెప్పారు. విషయం తెలిసిన ముజామిల్ ఎలాగైనా యువతిని ఇబ్బందులకు గురి చేయాలని పన్నాగం వేసినట్లు తెలిపారు. గతంలో ఇద్దరు కలిసి దిగిన ఫోటోలను మార్ఫింగ్ చేసి యువతిని బ్లాక్ మెయిల్ చేయడం మొదలు పెట్టారని తెలిపారు. ఆ యువతికి పెళ్లి సంబంధానికి వచ్చే వారికి కూడా మార్ఫింగ్ ఫోటోలను పంపించేవాడని పేర్కొన్నారు. యువతి దిశ ఎస్ఓఎస్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేసిందన్నారు. బాధిత యువతి ఇంటికి చేరుకున్న దిశ టీం వివరాలను సేకరించి, ఫోటోలను మార్ఫింగ్ చేసి ఇబ్బందులకు గురిచేసిన ముజా మిల్‌ను పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు చెప్పారు. ఆవేశంలో తెలియక తప్పు చేశానని, మరొకసారి యువతిని ఇబ్బంది పెట్టనని ముజామిల్ చెప్పాడని అన్నారు. యువతి కుటుంబ సభ్యుల సూచన మేరకు ముజామిల్‌కు కౌన్సెలింగ్ ఇచ్చి పంపించినట్లు తెలిపారు.